## మేలు జరిగివుంటే వైఎస్సార్‌సీపీకు ఓటు వేయండి..!

### -వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, యం.శంకర్‌నారాయణ

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, యం.శంకర్‌నారాయణ తదితరులు

రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మీకు, మీ కుటుంబాలకు మేలు జరిగివుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంటు అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ కోరారు. శనివారం వారు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మెన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ మాల్యవంతం మంజుల, ప్రజాప్రతినిధులు, పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గడప గడపకు జరిగిన మేలును వివరించే కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లను అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమం నిర్విఘ్నంగా కొనసాగాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరొకమారు అధికారంలోకి వచ్చి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన అవసరం ఉందని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల రమేష్, ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వజ్రకరూరు సర్పంచ్ మోనలిసా, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, ఎంపీటీసీలు అంగదాల గీత, ఈడిగ ప్రసాద్, జి.వన్నూరుసాబ్, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షెక్షావలి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, ఏడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మెన్ పామిడి వీరాంజినేయులు, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, మాజీ ఎంపీటీసీ సుద్దుల వెంకటేశ్వర్లు యాదవ్, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, గురికాల ఓబుళమ్మ, డి.శర్మస్, నాయకులు జి.కె.సుబ్బలక్ష్మి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఫిజికల్స్ సైన్సు పరీక్షకు 174 మంది విద్యార్థుల గైర్హాజరు

### - 1,435 మందికిగాను 1,261 మంది హాజరు

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన ఫిజికల్ సైన్సు పరీక్షకు 174 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షకు 1,435 మంది హాజరవ్వాల్సి ఉండగా 1,261 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో (కోడ్: 65075) పరీక్షకు 351 విద్యార్థులకుగాను 56 మంది గైర్హాజరుకాగా 295 మంది హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల కేంద్రంలో (కోడ్: 65076) పరీక్షకు 334 మందికిగాను 49 మంది గైర్హాజరుకాగా 285 మంది హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల కేంద్రంలో (కోడ్: 65077) పరీక్షకు 340 మందికుగాను 55 మంది గైర్హాజరుకాగా 285 మంది హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కేంద్రంలో (కోడ్: 65078) పరీక్షకు 260 మందికిగాను ఏడుగురు గైర్హాజరుకాగా 253 మంది హాజరయ్యారు. ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కేంద్రంలో (కోడ్: 65079) 150 పరీక్షకు మందికిగాను ఏడుగురు విద్యార్థులు గైర్హాజరుకాగా 143 మంది హాజరయ్యారు.

## వైభవంగా లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం

### -భక్తులతో కిటకిటలాడిన పెన్నహోబిళ క్షేత్రం

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త



పెన్నహోబిళంలో జరిగిన శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ త్రయోదశి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని పల్లకి ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి

### -వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డికు ఏపీయూడబ్ల్యూజే వినతి

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డికు వినతిపత్రం అందిస్తున్న ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు

జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) డిమాండ్ చేసింది. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు అమరవీరుడు భగత్‌సింగ్ వర్ధంతిను సందర్భంగా శనివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డికు ఏపీయూడబ్ల్యూజే ఉరవకొండ డివిజన్ అధ్యక్షుడు కె.ఆనంద్‌రావు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి బి.నాగరాజు, సీనియర్ జర్నలిస్టు పి.షేక్షావలి, ఉపాధ్యక్షుడు యం.అబ్దుల్ గఫూర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్.నరసింహనాయక్, ప్రతినిధులు టి.శేఖర్, యం.ఎస్.వెంకటేష్ వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల డిమాండ్లకు మద్దతునిచ్చి ఎన్నికల అజెండాలో వాటిని పొందుపర్చాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ 1982లో ప్రెస్ కమీషన్ చివరి నివేదిక వెలువడిందని గత నాలుగు దశాబ్దాలుగా దేశంలో ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా రాకతో మీడియా దృష్టాంతంలో పెనుమార్పు వచ్చిందన్నారు. ఈ మారిన నిర్మాణం అనేక ప్రశ్నలనే వేస్తోందని మీడియా సమస్యల యొక్క మొత్తం స్వరసస్తకాన్ని పరిష్కరించడానికి కొత్త మీడియా కమీషనే సమాధానం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి జర్నలిస్టులకు స్వేచ్ఛ చాలా ముఖ్యమైందని అయితే ఆ స్వేచ్ఛ అంతకంతకూ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛ కోసం ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల కోసం వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఇంటింటా ప్రచారంలో తెలుగుదేశం

పెనుకొండ, మార్చి 23 ప్రభాతవార్త

పెనుకొండ నగర పంచాయితీలో తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వినుకొండ టిడిపి అభ్యర్థి సవిత భర్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పట్టణంలోని ఉప్పర వాడ దర్గా రోడ్డు రెవెన్యూ కాలనీ తదితర వీధుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో సవితను గెలిపించాలని కోరారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏడాదికి మూడు సిలిండర్లు తల్లికి వందనం తదతర పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రఘువీరా చౌదరి, త్రివేంద్రనాయుడు, దాదు, కటికర కన్నా, రమణమ్మ, లక్ష్మీదేవి, సుబ్రహ్మణ్యం, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి కేటాయించాలి - బిజెపి నేతలు

పెనుకొండ, మార్చి 23 ప్రభాతవార్త

హిందూపురం పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి కేటాయించాలని పెనుకొండ నియోజకవర్గ బిజెపి నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ సారధ్యంలో భారతదేశం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. హిందూపురం ప్రాంతం కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందడానికి భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఉండాలని మా అందరి అభిమతం అన్నారు. పొత్తులో భాగంగా బాజాపాకు కేటాయించిన 6 స్థానాలలో హిందూపురం ఉందని పొత్తు ధర్మానికి విరుద్ధంగా జనసేన,కు, బాజాపాకు సంబంధం లేకుండా టిడిపి ఈ స్థానాన్ని తమ అభ్యర్థికి కేటాయించినట్లు ప్రకటించడం సరైంది క ఆదని మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎనుముల రామకృష్ణ, ముంతాజ్, అసెంబ్లీ కో కన్వీనర్ రవికుమార్, పెనుకొండ మండల అధ్యక్షులు మధుసూధన్, సోమందేపల్లి మండల అధ్యక్షులు సోమశేఖర్, రొద్దం మండలం అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్, పరిగి మండల అధ్యక్షులు బద్రీనాథ్, గోరంట్ల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జిల్లా యువమోర్చ నాయకులు బాలగోపాల్, సీనియర్ నాయకులు హనుమంతు యాదవ్, గోవిందు క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఏపిమోడల్ స్కూల్, కాలేజీలో ప్రవేశాలకు ఆహ్వానం

అగళి, మార్చి 23 ప్రభాతవార్త

ఏపి ఆదర్శ/ఇంటర్ ప్రవేశాలకు 2024-25 సంవత్సరానికిగాను దర్ఖఆస్తులను ఆహ్వానిస్తున్నట్లు విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలను జారీ చేశారు. ఈ కళాశాలలో ఎంపిసి, బైపిసితోపాటు ఎంఇసి, సిఇఇ కోర్సులు ఉన్నాయని, ఆంగ్ల మాధ్యమంలో ఉచతంగా పాటాలు బోధిస్తారని, 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ నెల 28 నుంచి మే నెల 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓసి, బిసి, ఈ బిసి విద్యార్థులు 200 ఫీజు చెల్లించాలని, ఎస్సీ, ఎస్టీలు 150 చెల్లించాలన్నారు.

## విద్యుత్ సర్క్యూట్‌తో కాలిన వక్క చెట్లు

### - లబోదిబో మంటున్న రైతు

అగళి, మార్చి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని దొక్కలపల్లి గ్రామానికి చెందిన గోవిందరాజుకు చెందిన వందలాది వక్క చెట్లు, కొబ్బరి చెట్లు, డ్రిప్ పరికరాలు కాలి బూడిద అయ్యాయి. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం మోటారుకు అమర్చిన విద్యుత్ సర్వీస్ ప్రమాద వశాత్తు అంటుకోవడంతో వక్క చెట్లు, కొబ్బరిచెట్లు కాలిపో యాయని, రైతు గోవిందరాజు ఆవేదన వ్యక్తం చేశారు. అష్టకష్టాలు పడి కన్న బిడ్డల్లా ఈ చెట్లను పెంచి పోషించామని, దిగుబడి ఇచ్చే సమయంలో ఇలా విద్యుత్ షాక్ వల్ల చెట్లు కాలి బూడిదై తీవ్రంగా నష్టపోయానని తనను ఆదుకోవాలని రైతు అధికారులకు మొర పెట్టుకున్నారు.

## తనిఖీలు ముమ్మరం

అగళి, మార్చి 23 ప్రభాతవార్త



తనిఖీ చేస్తున్న ఎస్ఐ వీరేష్

ఎన్నికల నియమావలి అమల్లోకి వచ్చినందున ఎస్ఐ వీరేష్ సిబ్బందితో తనిఖీలను ముమ్మరం చేశారు. పి.బ్యాడిగెర చెక్‌పోస్టులో వాహనాలను నిశితంగా తనిఖీ చేస్తున్నారు. కర్ణాటక బార్డర్‌లో చెక్‌పోస్టు ఏర్పాటుచేసి ప్రత్యేంకగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. డబ్బు, అక్రమ మద్యం, ఇతరాత్ర నిషేదిత పదార్థాలు రవాణా కాకుండా గట్టి చర్యలను తీసుకుంటున్నారు. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఈ తనిఖీ ఇలాగే కొనసాగిస్తామని ఎస్ఐ తెలిపారు.

## డీలర్లు ఎండియు ఆపరేటర్లు ఎన్నికల్లో పాల్గొంటేనే చర్యలు

అగళి, మార్చి 23 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

తహశీల్దార్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం కార్యాలయంలో డీలర్లు, ఎండియు ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. డీలర్లు, ఆపరేటర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన రాదని అలా పాల్గొంటే చర్యలు తప్పవని వెంకటేశ్వర్లు హెచ్చరించారు. అతిక్రమించి ఎన్నికల్లో పాల్గొంటే విధుల నుంచి తొలగిస్తామని తహశీల్దారు తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనపై సాక్ష్యంతోసహా ఫోటో లేదా వీడిఓ, ఆడియో రూపంలో రికార్డు చేసి సి విజువల్ యూబ్ ద్వారా అప్‌లోడ్ చేస్తే ఫిర్యాదు చేసినా ఐదు నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారన్నారు. ప్రతి డీలర్ 20వ తేది లోపు డీడీలు చెల్లించాలన్నారు. 17వ తేదిలోపు వారి రేషన్ సరుకులు వారి ఏరియాలోకి రైస్ బండి వచ్చినప్పుడు బయోమెట్రిక్ వేసి పొంద వలసి ఉంటుందన్నారు. డీలర్లు పాఠశాల మధ్యాహ్న భోజనం అంగన్‌వాడీ సెంటర్లకు గర్భిణి, బాలింతల పౌష్టికాహారం సకాలంలో అందించాలన్నారు. ఎండియు ఆపరేటర్లు, డీలర్లు కొందరు కుమ్మక్కై లబ్దిదారుల వేలి ముద్రలను తీసుకుని వచ్చే నెల బియ్యం పంపిణీ చేస్తామని చెబుతున్నామని మాకు ఫిర్యాదులు అందుతున్నాయని తహశీల్దారు తెలిపారు. ఎండియు ఆపరేటర్లు ఈ పాస్ మిషన్‌లో ఉదయం 6 గంటలకే లాగిన్ కావాలన్నారు. సక్రమంగా నిత్యావసర వస్తువులు అందించని యెడల బియ్యం తక్కువ ఇచ్చినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్న, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ

గుంతకల్లు, మార్చి 23 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి గోవింద్‌గౌడ్

పట్టణంలోని భాగ్యనగర్‌లో వున్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను శనివారం జిల్లా మెడికల్ వాలిడేషన్ టాస్క్‌ఫోర్స్ టీం తనిఖీ చేసింది. సెంటర్‌లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటి స్టాటిసికల్ అధికారి గోవింద్‌గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పనితీరు సక్రమంగా ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్, సూపర్‌వైజర్ గ్రేష్ పద్మలత, సిబ్బంది రియాజ్, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్‌జైల్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్జి

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త



చలివేంద్రాన్ని జడ్జి ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలోని స్పెషల్ జైలు వద్ద సూపరింటెండెంట్ మహేశ్వరుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం సీనియర్ సివిల్‌జడ్జి కాశీవిశ్వేశ్వరఆచారి, జూనియర్ జడ్జి దీప్తిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ సమీపంలో ప్రభుత్వ కార్యాలయాలు అధికంగా వుండడం వల్ల తమ అవసరాల కోసం వచ్చే ప్రజలకు మండువేసవిలో చలివేంద్రం ఉపయోగకరంగా వుంటుందన్నారు. అనంతరం వారు సబ్‌జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులు తదుపరి తమ జీవనాన్ని శాంతియుత వాతావరణలో జీవించాలంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సూర్యనారాయణరెడ్డి, గుత్తికోట సంరక్షణ సమితి ఛైర్మన్ విజయభాస్కర్‌చౌదరి, వైద్యాధికారి డాక్టర్ విష్ణుమూర్తి, సబ్‌రిజిస్ట్రార్ గురునాథ్, న్యాయవాది గంగాధర్‌కుమార్, సాధిక్, జాకీర్, అల్లాబకాష్, తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి పట్ల అవగాహన ర్యాలీ

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త



వైద్యసిబ్బంది ర్యాలీ చేస్తున్న దృశ్యం

ప్రస్తుత ఆధునిక వైద్యవ్యవస్థలో క్షయవ్యాధిని సులువుగా నివారించవచ్చని ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ శనివారం వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ వైద్యశాల నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా గాంధీచౌక్ వరకు ర్యాలీ చేశారు. టిబి వ్యాధి లక్షణాలున్న వారికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా మందులు, పౌష్టికాహారం అందిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యల్లప్ప, టిబి యూనిట్ వైద్యాధికారి విష్ణుమూర్తి, సూపర్‌వైజర్లు దేవదాసు, మన్సుర్‌అలి, జాఫర్, ఖాజాబీ, అమృతవల్లి, హెచ్ఐవి విభాగం సిబ్బంది, ల్యాబ్ టెక్నీషయన్లు, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 23 సంవత్సరాల వయసులోనే ఆయన తన పోరాట పటిమ ప్రదర్శించి స్వాతంత్ర్య పోరాటానికి పునాది వేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, రామ్మోహన్, జెన్నే కుల్లాయిబాబు, లక్ష్మినారాయణరెడ్డి, శామ్యూల్, నారాయణరెడ్డి, షెక్షావలి, నారాయణశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు గేట్స్ విద్యార్థులు ఎంపిక

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

గుత్తిలోని గేట్స్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శనివారం ఉద్యోగాల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగుళూరుకు చెందిన ఎస్ఎల్ఆర్ కంపెనీ ప్రతినిధులు ఎంబిఎ విద్యార్థులకు మౌఖిక, వ్రాతపరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా 5 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని వారిని మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్‌లుగా నియమిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి జయశర్మ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఎండి రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్‌లు అభినందించారు.

## కార్యకర్తల మనోభావాలను గుర్తించాలి

### -జితేంద్రగౌడ్‌కే టిడిపి టికెట్ ఇవ్వాలి

### -కురుబ, యాదవ సంఘాలు డిమాండ్

గుంతకల్లు, మార్చి 23 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

గుంతకల్లు నియోజకవర్గం టిడిపి టికెట్ విషయంలో అధిష్టానం కార్యకర్తల మనోభావాలను గుర్తించి మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌కే టికెట్ ఇవ్వాలని కురుబ, యాదవసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పుడు జితేంద్రగౌడ్ పార్టీ కోసం పనిచేశారని గుర్తు చేశారు. గతంలో అధికారపార్టీ నాయకులు టిడిపి కౌన్సిలర్ల అభ్యర్థుల నామినేషన్లు అడ్డుకుంటే ఎదురొడ్డి నిలిచి 8 మంది కౌన్సిలర్లు, ఎంపిటిసి, సర్పంచుల గెలుపుకు జితేంద్రగౌడ్ కృషి చేశారన్నారు. స్థానికేతరుడైన గుమ్మనూరు జయరాంకు టికెట్ ఇస్తారన్న జరుగుతున్న ప్రచారాలతో కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. అదే జరిగితే పార్టీకి గుంతకల్లు నియోజకవర్గంలో నష్టం వాటిల్లుతుందన్నారు. పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు జోక్యం చేసుకుని జితేంద్రగౌడ్‌కు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కురుబ సాధికార జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు పాల మల్లికార్జున, శేఖర్, శివప్ప, మల్లయ్య, శివన్న, సుధాకర్‌యాదవ్, మల్లికార్జున, జగన్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

### -ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులురెడ్డి

గుంతకల్లు, మార్చి 23 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎన్నికల అధికారి, ఆర్డీఒ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వీప్ యాక్టివిటీ కార్యక్రమంలో భాగంగా ఆర్డీఒ కార్యాలయం నుండి మెయిన్‌రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు పెద్దఎత్తున బైకుర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రధానంగా 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 25వరకు కొత్త ఓటు నమోదుకు అవకాశం వుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, గుంతకల్లు, గుత్తి తహశీల్దార్లు శేషఫణి, చంద్రశేఖర్‌నాయక్, ఎన్నికల డిప్యూటి తహశీల్దార్ ఆదినారాయణ, వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సిఐలు రామసుబ్బయ్య, గణేష్, మహేశ్వర్‌రెడ్డి, రెవెన్యూ, మున్సిపల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



బైకు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## క్షయ వ్యాధి నిర్మూలణపై అవగాహన ర్యాలీ

### -ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నిర్వహణ

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిరూ మలణపై శనివారం అవగాహన ర్యాలీ జరిగింది. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జరిగిన ర్యాలీ అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియం ట్యూబర్ కులై అనే ఒక రకమైన వ్యాధికారక సూక్ష్మజీవివల్ల సంక్రమిస్తుందన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి ఉదయం, సాయంత్రం అధిక జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, దగ్గుతోపాటు గళ్ళ పడటంలాంటి లక్షణాలు ఉంటాయన్నారు. క్షయ వ్యాధితో బాధపడేవారు దగ్గినపుడు, తుమ్మినపుడు ఈ వ్యాధికారక క్రిములు వాతావరణంలో వ్యాప్తి చెంది ఇతరులకు వ్యాధి సంక్రమిస్తుందన్నారు. పిల్లలు పుట్టిన వెంటనే బీసీజీ వ్యాక్సిన్ వేయించాలన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు వెంటనే గళ్ళ పరీక్ష, ఎక్స్‌రే తీయించుకోవాలని, డాట్ పద్దతిలో ఉచితంగా అందించే మందులను క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సూపర్‌వైజర్ శేఖర్, సీఓ భగవాన్‌దాస్, స్టాఫ్ నర్సు సునీత, ఫార్మసిస్టు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు నివాళులు

### -ఏఐఎస్ఎఫ్, ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త



భగత్‌సింగ్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు



భగత్‌సింగ్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఆర్ఎస్‌యూ నాయకులు

అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిను శనివారం ఏఐఎస్ఎఫ్, ఆర్ఎస్‌యూ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, ఎస్సీ బాలుర నంబర్-2 వసతిగృహంలో ఆర్ఎస్‌యూ నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్‌సింగ్ గొప్ప స్వతంత్ర్య పోరాట యోధుడని అతని సహచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి బ్రిటీష్ పాలకులపై తిరగబడి కేవలం 23 ఏళ్ల వయసులో ఉరితీయబడ్డారన్నారు. వారు చూపిన తెగువ, పోరాట పటిమ, దేశభక్తి నేటి తరం యువకులు పునికిపుచ్చుకోవాలని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ మండల అధ్యక్షుడు హరూన్ రషీద్, నాయకులు అనీల్, సాయి, మారుతి, కార్తీక్, సుధీర్, ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు భీమేష్, నాయకులు పవన్‌సాయి, హేమసాగర్, రాంచరణ్, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పెద్దలు టికెట్టు ఎవరికిచ్చినా కష్టపడి పనిచేస్తా

### -డీసీసీ ఉపాధ్యక్షుడు వడ్ల ఆంజినేయులు

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిర్ణయించి ఎవరికి టికెట్టు కేటాయించినా పార్టీ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కష్టపడి పనిచేస్తానని డీసీసీ ఉపాధ్యక్షుడు వడ్ల ఆంజినేయులు తెలిపారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ఎంపికచేస్తే నిబద్దతగల పార్టీ కార్యకర్తగా వారికోసం పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉంటుందన్నారు. గతంలో ఏం జరిగిందో ఇప్పుడు అవసరంలేదని ఇప్పుడు వై.ఎస్.షర్మిల నాయకత్వం చేపట్టిన తర్వాత పార్టీవైపు ప్రజలు చూస్తున్నారన్నారు. పార్టీకు పూర్వ వైభవం తీసుకురావడానికి సమిష్టిగా అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## స్ఫూర్తిప్రధాత, ప్రపంచం గర్వించదగ్గ మేధావి డా॥బి.ఆర్.అంబేద్కర్

### -అట్టహాసంగా జరిగిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వక్తలు

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త



జోగప్పబావి వీధిలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అందబ్కేర్ విగ్రహావిష్కరణ దృశ్యం

క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనా అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని నిరూపించిన స్ఫూర్తి ప్రధాత, ప్రపంచం గర్వించదగ్గ మేధావి భారతరత్న డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ అని వక్తలు కొనియాడారు. పట్టణంలోని 3వ వార్డు జోగప్పబావి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరిగింది. విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి చింతపర్తి చంద్రయ్య ముఖ్య అతిధిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించగా కార్యక్రమంలో ఆదినారాయణ, బాలసుబ్రమణ్యం, విగ్రహ దాత గంగోల రాజు, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోలక బాలరామాంజినేయులు, డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న జన్మించిన బి.ఆర్.అంబేద్కర్ చిన్నతనంలో ఎన్నో కష్టాలుపడి అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో చదివి అత్యున్నత స్థాయికి చేరుకొని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్తని కొనియాడారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ఆయన మరణానంతరం 1990లో అత్యున్నత పురస్కారమైన భారతరత్నను ప్రకటించిందన్నారు. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన అంబేద్కర్‌ను నేటి తరం స్ఫూర్తిగా తీసుకొని తమను తాము మలుచుకొని దేశం గరి ్వంచేలా అత్యున్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిధులు చేతుల మీదుగా విగ్రహ దాత గంగోల రాజు అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులకు అంబ్కేదర్ చిత్రపటాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు తేజ, క్రిష్ణ, చాముండి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

